సాక్షి అన్నమయ్య జిల్లా

శుక్రవారం । 12 । సెప్టెంబర్ । 2025



ఎర్రచందనం దుంగలు స్వాధీనం

సానిపాయి అటవీ ప్రాంతంలో అప్పయ్యగారి పల్లి సమీపంలో ఎర్ర స్మగ్లర్లను అరెస్టు చేసి వారి నుంచి 15 ఎర్రచందనం దుంగలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. -8లో




పచ్చదనం మాయం

ఒంటిమిట్ట కోదండ రామాలయంలో టీటీడీ అధికారులు పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పచ్చదనం పరుచుకుంది. పర్యవేక్షణ లోపంతో పచ్చదనం మాయమవుతోంది. -8లో

మదనపల్లె : టమాటా ధరలు (10 కిలోలు)

	కనిష్టం	గరిష్టం
మొదటిరకం	రూ.160	రూ.200
రెండోరకం	రూ.100	రూ.150

మార్కెట్‌కు వచ్చిన మొత్తం సరుకు : 125 మెట్రిక్ టన్నులు



న్యూస్‌రీల్

జిల్లా కలెక్టర్‌గా నిశాంత్ కుమార్



రాయచోటి: అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్ గా నిశాంత్ కుమార్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఆయన ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ గా పనిచేస్తున్నారు.. స్థానికంగా పనిచేస్తున్న జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్‌ను బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. గత ఏడాది జూలై 7వ తేదీన శ్రీధర్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు.

క్రీడాభారతి పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలి

మదనపల్లె సిటీ: క్రీడాభారతి ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడా జ్ఞాన పరీక్ష-25 దరఖాస్తు చేసుకోవాలని జిల్లా క్రీడాభారతి అధ్యక్ష, కార్యదర్శులు దిలీప్, నరేష్ తెలిపారు. వ్యక్తిగత, బృందం కుటుంబం, స్నేహితుల కూటమి విభాగాలుగా క్రీడాభారతి డాట్ ఓఆర్‌జీ అనే వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. ఈనెల 14వ జరిగే ఆన్‌లైన్ పరీక్షలో 25 నిమిషాల్లో 50 క్రీడా క్విజ్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఇందులో ఎక్కువ మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిన వారికి రూ.లక్ష, రెండో స్థానం పొందిన వారికి రూ.50వేలు, మూడో స్థానంలో నిలిచిన వారికి రూ.25 వేలు, నాలుగో స్థానం పొందిన వారికి రూ.10వేలు చొప్పున బహుతులు అందజేయనున్నట్లు చెప్పారు.

ఏఐతో గ్లోబల్ అవకాశాలు



మాట్లాడుతున్న గోపాలకృష్ణన్

కురబలకోట: ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ)తో గ్లోబల్ అవకాశాలు లభిస్తాయని, ఇది ప్రపంచంలో సరికొత్త ప్రబల సాంకేతిక శక్తిగా మారుతోందని తమిళనాడులోని కేఎస్ రంగస్వామి ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ ఆర్. గోపాలకృష్ణన్ అన్నారు. అంగళ్లు మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీలో రెండు రోజుల పాటు జరిగిన కేరీర్ గైడెన్స్ కార్యక్రమంలో గురువారం ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ ఏఐ ప్రపంచ వ్యాప్తంగా విప్లవాన్ని సృష్టిస్తోందన్నారు. సాఫ్ట్, టెక్నికల్ స్కిల్స్, లీడర్‌షిప్ నైపుణ్యాలతో ఉపాధి, ఉద్యోగావకాశాలు సాకారం అవుతాయన్నారు. భవిష్యత్ ప్రపంచాన్ని శాసించేది కూడా ఏఐయేనన్నారు.వివిధ రంగాల్లో కీలకంగా మారుతున్న ఈ టెక్నాలజీపై విద్యార్థులు పట్టు సాధించి భవిష్యత్ నిర్మాణం చేసుకోవాలని సూచించారు.

వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ

రాయచోటి టౌన్: రైతులు ఎరువులు, పురుగు మందులను వ్యవసాయ అధికారుల సూచనల మేరకే వినియోగించాలని జిల్లా వ్యవసాయాధికారి జి. శివనారాయణ తెలిపారు. గురువారం గొర్లమొదివీడు, యండపల్లె గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించారు. రైతులుసేంద్రియ ఎరువులు వాడాలని సూచించారు. సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేయడం వల్ల నాణ్యతతో పాటు అధిక దిగుబడి వస్తుందన్నారు. భూమి సారవంతంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి వ్యవసాయ శాఖ ఏడీఏ శ్రీలత, డీపీఎం బీవీ మోహన్, రాయచోటి ఎంఏవో రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

● ఉచిత బస్ ఎఫెక్ట్

పట్టాలు తప్పిన రైల్వే ఆదాయం

కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్త్రీలకు ఉచిత బస్సు పథకం.. రైల్వే ఆదాయానికి గండికొండుతోంది. నిత్యం రద్దీగా ఉండే ప్యాసింజర్ రైళ్లు.. ఇప్పుడు వెలవెలబోతున్నాయి. మహిళా ప్రయాణికుల రాకపోకలు గణనీయంగా తగ్గాయి. దీంతో మహిళా బోగీలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఇప్పటికే రైళ్లలో కేంద్ర ప్రభుత్వం రాయితీలు తొలగిస్తూ వస్తున్న క్రమంలో.. ఈ పథకం రైల్వే ఆదాయానికి మరో దెబ్బ కొట్టింది. ఇప్పుడు ప్రత్యామ్నాయంగా కేంద్రం ఏ దిశగా అడుగులు వేస్తోందో.. వేచి చూడాల్సిందే.

- ఖాళీగా మహిళా బోగీలు
- ప్రతి స్టేషన్‌లో పడిపోయిన రాబడి
- బోసిపోతున్న ప్యాసింజర్ రైళ్లు
- రైల్వే అధికారుల్లో ఆందోళన



హుబ్లీ నుంచి తిరుపతికి వెళ్లే ఇంటర్‌సిటీ ప్యాసింజర్‌లో ఖాళీగా దర్శనమిస్తున్న సీట్లు

రాజంపేట: ఉభయ జిల్లాల మీదుగా మార్గంలో 25 స్టేషన్లు ఉండగా, డైలీ 30 (అప్ అండ్ డౌన్) రైళ్లు నడుస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత బస్సు పథకంతో రైల్వేలకు వస్తున్న ఆదాయం పట్టాలు తప్పుతోంది. ఇప్పటి నుంచే అధికారుల్లో ఎర్నింగ్స్(ఆదాయం)పై ఆందోళన రోజురోజుకు హెచ్చరిల్లుతోంది. ఉమ్మడి వైఎస్సార్ కడప జిల్లాలోని రైలుమార్గంలో నడిచే నంద్యాల-రేణిగుంట డెమో ప్యాసింజర్, అరకోణం నుంచి కడప వరకు నడిచే అరక్కోణం, తిరుపతి నుంచి హుబ్లీ మధ్య నడిచే ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్లపై ఉచిత బస్ (స్త్రీశక్తి పథకం) ప్రభావం పడింది. దీంతో రైల్వే ఆదాయనికి ఉచిత బస్ (ఆర్టీసీ) గండికొట్టిందనే రైల్వే నిపుణులు భావిస్తున్నారు. మరో వైపు మోదీ సర్కారు రాయితీలను రానురాను తీసేసుకుంటూ వస్తోంది. జర్నలిస్టుల పాస్‌లతోపాటు అన్ని రకాల రాయితీలకు మంగళం పాడిన సంగతి విదితమే. రైల్వేకమర్షియల్ విభాగాన్ని.. ఇప్పుడు ఉచితబస్‌తో ఎర్నింగ్స్ కోల్పోతున్న అంశం వేధిస్తోంది.

రైలు ప్రయాణానికి మహిళలు దూరం

ఏ రైలులో అయినా గార్డుబ్రేక్ ముందు ఉండే లేడీస్ కోచ్‌లో సీట్ల కోసం మహిళలు పోటీపడే పరిస్థితులు నిత్యం కొనసాగుతుండటం విదితమే. ప్రతి స్టేషన్‌లో అధికంగా మహిళలు ఈ కోచ్‌లో సీటు కోసం పోటీ పడుతుంటారు. ఇప్పుడు ఆ పరిస్థితులు కనిపించడం లేదు. లేడీస్‌కోచ్‌లో కనీసం పదిమంది కూడా లేని పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీన్ని బట్టి చూస్తే మహిళా ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై ఆసక్తి చూపుతుండటమే.. ఇందుకు కారణమని రైల్వే వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. పైగా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితమే అన్న భావనలో రైలు ప్రయాణాలకు స్వస్తి చెపుతుండటం గమనార్హం.

ఉమ్మడి వైఎస్సార్ కడప జిల్లా సమాచారం

మార్గం: ముంబయి-చెన్నై
రైళ్లు : 30 (అప్ అండ్ డౌన్)
స్టేషన్లు: 25
కిలోమీటర్లు: 180



మచ్చుకు.. ఒంటిమిట్ట తీసుకుంటే..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికారిక రామాలయం ఒంటిమిట్ట కోదండ రామాలయం. ఉమ్మడి కడప జిల్లా కానీ, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, తిరుపతి, నెల్లూరు, చిత్తూరు తదితర జిల్లాల నుంచి ఒంటిమిట్టలో ఆగే రైళ్లకు వచ్చేవారు. ఫలితంగా నిత్యం రూ.4 వేలు లోపు ఎర్నింగ్స్ వచ్చేంది. ఇప్పుడు అది రూ.400కు పడిపోయింది.

చాలా బోగీల్లో ఖాళీగా సీట్లు

ముంబయి-చెన్నై రైలు మార్గంలోని ఉమ్మడి కడప జిల్లా మీదుగా నడిచే ప్యాసింజర్ రైళ్లు బోసిపోతున్నాయి. ప్రయాణపు ధర తక్కువ అయిన క్రమంలో మహిళా ప్రయాణికులతో రద్దీగా ఉండేవి. బోగీలు మహిళలతో కళకళలాడేవి. ఇప్పుడు ఆ దృశ్యాలు రైలు బోగీలు దూరమయ్యాయి. చాలా మటుకు బోగీల్లో సీట్లు ఖాళీగా కనిపిస్తున్నాయి.

తెలంగాణ, తమిళనాడుకు వెళ్లే రైళ్లలో..

తెలంగాణ, తమిళనాడుతోపాటు పలు రాష్ట్రాలకు వెళ్లే రైళ్లలో లాంగ్ జర్నీ లేడీస్ కనిపిస్తున్నారు. ఈ రైళ్లలో తిరుపతి, రేణిగుంట, రైల్వేకోడూరు, కడప, ఎర్రగుంట్ల, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు, అనంతపురం, రాష్ట్ర సరిహద్దుల వరకు ప్రయాణం ఉచితంగానే మహిళలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో దూర ప్రాంత రైళ్లపై కూడా లోకల్ జర్నీ తగ్గిపోయిందని రైల్వే వర్గాలు పేర్గొంటున్నాయి. ఫలితంగా ఈ విధంగా కూడా రైల్వే ఆదాయాన్ని ఉచిత బస్ పథకం గండికొట్టింది.

ప్యాసింజర్ రైళ్లపై తీవ్ర ప్రభావం

ఉమ్మడి వైఎస్సార్ కడప జిల్లా రైలు మార్గంలో ప్రతి రైల్వేస్టేషన్‌లో ఎర్నింగ్స్ పడిపోతున్నాయి. ప్రధానంగా ప్యాసింజర్ రైళ్ల ప్రయాణంలో ఈ పరిస్థితి చోటుచేసుకుంది. పేదోడి రైళ్లుగా నడుస్తున్న వీటిలో.. తక్కువ వ్యయంతో గమ్యాలకు చేరుకోవచ్చన్న భావనలో మహిళలు ప్రయాణాలు సాగించేవారు. ఇప్పుడు ఆర్టీసీ ఉచిత బస్సుతో రైలు ప్రయాణాలపై ఆసక్తి చూపడం లేదు. కడప నుంచి ఒంటిమిట్ట, నందలూరు, తిరుపతి, కాణిపాకం, తిరుచానూరు, శ్రీకాళహస్తి లాంటి పుణ్యక్షేత్రాలకు నంద్యాలడెమో, ఇంటర్‌సిటీ, అరకోణం రైళ్లను మహిళలు ఆశ్రయించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. నంద్యాల నుంచి కడప, తిరుపతి కానీ ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం చేస్తున్నారు. ఫలితంగా ఈ మూడు రైళ్లు ఆగే స్టేషన్‌లలో ఎర్నింగ్ పడిపోతున్నాయి.



ఉమ్మడి జిల్లా రైలు మార్గంలో నడిచే నంద్యాల-రేణిగుంట డెమో రైలు



రెడ్‌బుక్ రాజ్యాంగంలో పత్రికా స్వేచ్ఛ కూడా లేదు



రాష్ట్రంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం అమలు కావడం లేదు. లోకేష్ రాసిన రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోంది. ఇందులో పత్రికా స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్యానికి కూడా స్థానం లేకుండా పోయింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాస్తే ఎడిటర్లపై కూడా కేసులు పెట్టడం దుర్మార్గం. స్టేట్‌మెంట్ పబ్లిష్ చేస్తే కేసులు పెడతారా? కంటెంట్ మారినా.. ఒక నాయకుడి ప్రెస్ మీట్ కవర్ చేస్తే కేసులు పెట్టడం ఏమిటి? పత్రికా స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్య హక్కు ఈ రాష్ట్రంలో లేవా? ప్రజాస్వామ్య దేశంలో మొదటి సారి ఇలాంటి విచిత్రాలు చూస్తున్నాం. ఎంతో కాలం ఇలాంటి ఆగడాలు సాగవు. దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.

–ఎస్‌బీ అంజద్‌బాషా, మాజీ డిప్యూటీ సీఎం

సమంజసం కాదు



ఒక రాజకీయ నాయకుడు తన అభిప్రాయాన్ని తెలియయజేసినప్పుడు విలువైన సమాచారాన్ని ప్రజలకు చేరవేయడం ప్రజల పక్షాన ఉన్న పత్రికల బాధ్యత. అయితే ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాస్తే పత్రికలపై, ఎడిటర్లపై కేసులు పెట్టడం సమంజసం కాదు .అది పత్రికా స్వేచ్ఛను,వాక్ స్వాతంత్ర్యాన్ని హరించడమే.కేసులు పెట్టడాన్ని ఖండిస్తున్నాం. ఇలాంటి ఆగడాలు ఎంతో కాలం సాగవు. దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.

– కొరముట్ల శ్రీనివాసులు, మాజీవిప్, మాజీ ఎమ్మెల్యే, రైల్వేకోడూరు

మీడియా స్వేచ్ఛను హరించడమే



రాజకీయ నేతలు మాట్లాడిన మాటలను ప్రజల వద్దకు తీసుకెళ్లే మాధ్యమం మీడియా.ఈ క్రమంలో వారికి ఇష్టం లేని మాటలు మాట్లాడారని, ప్రజల గొంతుక అయిన పత్రిక పట్ల, ఎడిటర్ల పట్ల కక్షపూరితంగా వ్యవహరించడం దుర్మార్గం.ఇది మీడియా స్వేచ్ఛను హరించడమే. ప్రజాస్వామ్యానికి ఇది ఏమాత్రం మంచిది కాదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు వస్తే.. వాటిని ఖండించవచ్చు లేదా సంబంధిత అధికారి లేదా పదవిలో ఉన్న నాయకుడు పరువు నష్టం దావా వేసుకునే వీలుంది. అయితే చంద్రబాబు సర్కారు కొత్త సంస్కృతికి తెర తీసింది. పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయించడం.. ఎడాపెడా అక్రమ కేసులు నమోదు చేసి కోర్టుల చుట్టూ తిప్పే ప్రక్రియను ఎంచుకుంది.ఆధారాల్లేని కేసులు చట్టప్రకారమే కాదు.. ప్రజల ముందు కూడా నిలబడవు.

–గడికోట శ్రీకాంత్ రెడ్డి, మాజీ చీఫ్ విప్

రాత్రి అక్రమంగా యూరియా తరలింపు

దువ్వూరు (వైఎస్‌ఆర్ జిల్లా): మండలంలో రాత్రిళ్లు అక్రమంగా యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతోంది. నిజమైన రైతులకు యూరియా అందక ఎండకు క్యూలో నిలుచొని అష్టకష్టాలు పడుతుంటే.. ప్రైవేట్ వ్యాపారులు మాత్రం రూ.400 నుంచి రూ.500 వరకు వసూలు చేస్తున్నారు. ఎవరు ఎక్కువ ధర ఇస్తే వారికి ఏ సమయంలోనైనా యూరియా దొరుకుతుందని రైతులు ఆరోపిస్తున్నారు. యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ ఏఎస్పీ గత నెలలో దువ్వూరులోని ఫర్టిలైజర్స్ దుకాణాలపై దాడులు చేసి హెచ్చరించినా.. వ్యాపారుల తీరు మారలేదు. దువ్వూరుకు చెందిన మహానందీశ్వర ట్రేడర్స్ గురువారం రాత్రి 9 గంటల సమయంలో మూడు ఆటోల్లో యూరియాను అక్రమంగా తరలిస్తుండగా.. సమీపంలో ఉన్న దళితవాడ రైతులు యూరియా మాకు ఇమ్మంటే లేదన్నారు, ఈ సమయంలో ఎక్కడికి తరలిస్తున్నారని అడ్డుకున్నారు. 'మా ఇష్టం మేము ఏ సమయంలోనైనా అమ్ముకుంటాం, మీరెవరు అడ్డుకునేది' అంటూ షాపు సిబ్బంది దురుసుగా ప్రవర్తించారు.

- మరో పక్క వ్యవసాయాధికారులు దువ్వూరు మండలానికి 980 టన్నుల యూరియా ఇంత వరకు వచ్చిందని చెబుతున్నారు. ఆ యూరియాలో ఎంత శాతం రైతులకు అందిందో, పక్కకు ఎంత తరలిపోయిందో అధికారులే లెక్క తేల్చాలి. ఇంత స్థాయిలో యూరియా పంపిణీ చేసినా రైతులకు అందకుండా ఇలా రాత్రిళ్లు బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతుంటే... నిజమైన రైతులకు యూరియా ఎక్కడ అందుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియాను సక్రమంగా పంపిణీ చేయని అధికారులు.. అవసరం లేకున్నా యూరియా వాడుతున్నారని, రైతులపైనే నిందలు మోపుతున్నారు. దువ్వూరు మండలంలో 13,500 ఎకరాల్లో పంటలను సాగు చేయగా, అందులో దాదాపు 60 శాతంపైన కేసీ కెనాల్ పరిధిలో రైతులు వరి సాగు చేశారు. ఒక ఎకరాకు ఎంత తక్కువ అన్నా మూడు బస్తాల యూరియా పడుతుందని, కానీ ఒక బస్తా కూడా దొరకడం కష్టంగా ఉందని రైతులు వాపోతున్నారు. వ్యవసాయ అధికారులు ఇప్పటికైనా యూరియా పక్కకు తరలిపోకుండా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.



ముష్టూరు సచివాలయం వద్ద గుమికూడిన రైతులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ తిప్పేస్వామి



కురబలకోట మండలంలోని బండపల్లిలో క్యూలో రైతులు

కొరత.. కలత

యూరియా కోసం అన్నదాతల ఆవేదన రోదనగానే మారుతోంది. యూరియో.. రామచంద్రా అంటున్నా.. పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఒక బస్తా ఎరువు కోసం మండే ఎండలో.. పస్తులతో రోజంతా పడిగాపులు తప్పడం లేదు. చాంతాడంతా క్యూలైన్లో నిల్చోవాల్సి వస్తోంది. అప్పటికీ ఎరువు దొరుకుతుందో లేదో తెలియని పరిస్థితి. గత ప్రభుత్వ హయాంలో ఎన్నడూ చూడని దుస్థితిని ఎదుర్కొంటున్న రైతుకు.. కూటమి ప్రభుత్వం విషమ పరీక్ష పెడుతోంది.



- కొనసాగుతున్న యూరియా కష్టాలు
- క్యూలైన్లలో అవస్థలు పడుతున్న రైతులు



నిమ్మనపల్లె రైతు సేవాకేంద్రం వద్ద యూరియా కోసం క్యూలైన్లలో వేచిచూస్తున్న రైతులు

నిమ్మనపల్లె/కురబలకోట: రైతులకు యూరియా కష్టాలు కొనసాగుతున్నాయి. గురువారం మండలంలోని రెడ్డివారిపల్లెలో 250, బండ్లపైలో 250, వెంగంవారిపల్లెలో 290, నిమ్మనపల్లెలో 224, ముష్టూరులో 200 మొత్తంగా 1,214 యూరియా బస్తాలను రైతులకు పంపిణీ చేశారు. అయితే తగినంత యూరియా అందుబాటులో లేకపోవడంతో తమకు అందుతుందో లేదో అన్న భయంతో అధికసంఖ్యలో పంపిణీ కేంద్రాల వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలో కొందరికి యూరియా అందినా మరికొందరికి పూర్తిగా దక్కకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓ వైపు ఎండవేడిమి, ఉక్కపోత అధికంగా ఉన్నా క్యూలైన్లో వేచిచూస్తూ అవస్థలు పడ్డారు. నిమ్మనపల్లె రైతుసేవా కేంద్రాల వద్ద ఒకరిద్దరు స్పృహ తప్పారు. వెంటనే స్థానికంగా ఉన్న రైతులు నీరు అందించి సపర్యలు చేయడంతో కోలుకున్నారు. యూరియా కొరత లేదని ఇప్పటికే 200 మెట్రిక్ టన్నులు పంపిణీ చేశామని, మరో 150 మెట్రిక్ టన్నులు మండలానికి కేటాయించారని అధికారులు తెలిపారు.

- కురబలకోట మండలంలోనూ యూరియా కష్టాలు కొనసాగుతున్నాయి. రైతు సేవాకేంద్రాల వద్ద రైతులు బారులుతీరారు. సరిపడా నిల్వలు లేకపోవడంతో ఒక్కో రైతుకు ఒక బస్తామాత్రమే ఇస్తున్నారు. దీంతో పంటలు ఎలా సాగు చేసుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా కొరతపై స్థానిక వ్యవసాయాధికారితో మాట్లాడగా మండలానికి 40 టన్ను లు వచ్చిందని, ఇంకా రావాల్సి ఉందని తెలిపారు.

ప్రశాంతంగా కౌన్సెలింగ్

కడప రూరల్: కడప వైద్య ఆరోగ్య శాఖ ప్రాంతీయ కార్యాలయం (జోన్-4)లో గురువారం నిర్వహించిన కాంట్రాక్ట్ స్టాఫ్‌నర్స్ నియామకాల కౌన్సెలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎంపికైన 67 మందికి కౌన్సెలింగ్ నిర్వహించారు. స్టాఫ్‌నర్స్‌లుగా పోస్టింగ్‌లు ఇచ్చారు. ఆ శాఖ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ రామగిడ్డయ్య మాట్లాడుతూ నిబంధనల ప్రకారం కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శేఖర్, సూపరింటెండెంట్‌లు శ్రీనివాసులు, వెంకటసుబ్బమ్మ పాల్గొన్నారు.



క్రిటికల్ కేర్ యూనిట్‌కు శంకుస్థాపన



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు సత్యకుమార్‌యాదవ్, రాంప్రసాద్‌రెడ్డి తదితరులు

రాయచోటి టౌన్: రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో నూతనంగా క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్, రవాణా క్రీడలు, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. రూ.23.75 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్‌ను నిర్మించనున్నారు. అనంతరం రెండు నూతన అంబులెన్స్‌లను కూడా ప్రారంభించారు. మంత్రులు ఆస్పత్రిని సందర్శించారు. రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని వైద్యులకు సూచించారు.

నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి

డీఎంఎల్‌టీఓ రమేష్‌బాబు

మదనపల్లె సిటీ: నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని జిల్లా టీబీ, ఎయిడ్స్,లెప్రసీ అధికారి డాక్టర్ రమేష్‌బాబు అన్నారు. గురువారం మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఎఆర్‌టీ,ఐసీటీసీ,ఎస్‌టీఐ సిబ్బందితో సమీక్షా సమావేశం జరిగింది. హెచ్‌ఐవీ కేసులు నమోదు చేసి ఏఆర్‌టీలో రిజిస్ట్రేషన్ తప్పకుండా చేయించాలన్నారు. ఐఈసీ క్యాంపెయిన్ కాలేజీలు, హైరిస్క్ ప్రాంతాల్లో చేయాలన్నారు.హెచ్‌ఐవీపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

ప్రతి హెచ్‌ఐవీ పాజిటివ్ కేసులోనూ టీబీ పరీక్షలు చేయించాలన్నారు.ఐసీటీసీ,ఏఆర్‌టీ కేంద్రాల్లో సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. ఎన్‌జీఓలతో కలిసి హైరిస్క్ ప్రాంతాల్లో క్యాంపులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం డేవిడ్ భాస్కర్, ఐసీటీసీ కౌన్సిలర్లు జయకుమార్,చంద్రమోహన్, పుల్లయ్యానాయుడు, దీప్తితో పాటు ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎంఎల్‌టీఓ రమేష్‌బాబు

ANNAMACHARYA UNIVERSITY

(Estd under AP Private Universities (Establishment and Regulation) Act, 2016)
(University listed in UGC as per section 2(f) of the UGC Act, 1956)
New Boyanapally, RAJAMPET, Annamayya District, A.P., 516126
www.annamacharyauniversity.edu.in

COUNSELLING CODE: AITSPU

ADMISSIONS OPEN 2025-26

COLLEGE OF LAW

is offering the following course at university:

*3 Year L.L.B.(Hons)

Web - Counselling: Exercise of Web options starts from 12.09.2025 to 14.09.2025

LIMITED MANAGEMENT QUOTA SEATS AVAILABLE

Students interested can attend the admission process at the University premises with all original documents on or before 30.09.2025

Contact for Admissions: 8978608915/9848998641

REGISTRAR

రాయచోటిలో కళా ఉత్సవ్



మాట్లాడుతున్న డీఈఓ సుబ్రహ్మణ్యం

రాయచోటి : విద్యార్థుల్లో కళాత్మక ప్రతిభ వెలికితీసేందుకు కళా ఉత్సవ్‌-2025 జిల్లా స్థాయి పోటీలు గురువారం రాయచోటి డైట్‌లో గురువారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం ప్రారంభించి మాట్లాడుతూ తమ ప్రతిభ ప్రదర్శించేందుకు విద్యార్థులకు చక్కటి వేదిక కళా ఉత్సవ్‌ అన్నారు. జిల్లా నోడల్‌ అధికారి మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ గాత్ర, వాద్య సంగీతం, నృత్యం, నాటకం, దృశ్య కళలు, కథా కథనం పోటీల్లో 146 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఆరు విభాగాలలోని పన్నెండు అంశాలలో రెండు రోజుల పాటు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రథమ, ద్వితీయ. తృతీయ స్థానాలు పొందిన వారిని విజేతలుగా ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, నాగమునిరెడ్డి, స్వతంత్ర బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యవేక్షణ శూన్యం.. పచ్చదనం మాయం

ఆంధ్ర భద్రాద్రిగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండ రామాలయంలో పచ్చదనం మాయమవుతోంది. టీటీడీ అధికారులు పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పచ్చదనం పరుచుకుంది. ఆలయ పరిసర ప్రాంతంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌ వద్ద పచ్చదనం ఆహ్లాదం కలిగిస్తోంది. మిగిలినవి మొక్కలు స్థానిక సీఎం విడిది గృహం వద్ద ఉంచారు. అయతే పర్యవేక్షణ లేకపోవడంతో ఇక్కడ నిత్యం పశువులు మొక్కలను పాడు చేస్తున్నాయి. మొక్కలను పెంచిన టీటీడీ అధికారులు వాటిని పట్టించుకోకపోవడంతో మొక్కలను పశువులు తినేస్తున్నాయని భక్తులు చెబుతున్నారు.

– ఒంటిమిట్ట



టీటీడీ తెప్పించిన చెట్లను మేస్తున్న పశువులు



కంచను వేసిన చెట్లను తింటున్న పశువులు

ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే.. కేసులా?

సీపీఐ జిల్లా కార్యదర్శి పి మహేష్‌



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి మహేష్‌

రాయచోటి : సమస్యలపై ప్రశ్నించే గొంతుకలను అణచివేసేలా కలెక్టర్‌, ఎస్పీలు అక్రమ కేసులు బనాయించడం సరికాదని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మహేష్‌ అన్నారు. సీపీఐ కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ కమ్యూనిస్టులపై దేశంలో చేయని కుట్రలు, పెట్టని కేసులు లేవన్నారు. సమస్యలపై పోరాటాలు చేసే సందర్భంలో లాఠీ దెబ్బలు పడినా, తూటాలు పేలినా రక్తాన్ని చిందించడమేగానీ, వెనుకడుగు వేయలేదని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరకు అవస్థపడుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదన్నారు. ఎనభై శాతం యూరియా బ్లాక్‌ మార్కెట్‌కు తరలిందంటూ సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 8న వందలాది మంది రైతులు ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. దీనిపై కేసులు పెట్టని పోలీసులు అన్నమయ్య జిల్లా మదనపల్లి సబ్‌ కలెక్టర్‌ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసిన వారిపై కేసులు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. యూరియా పుష్కలంగా ఉంటే ఎందుకు రైతులకు టోకెన్లు ఇచ్చి సచివాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారని ప్రశ్నించారు. మదనపల్లి, తంబళ్లపల్లి నియోజకవర్గాల చుట్టూ రైతులు తిరగడం నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. మదనపల్లి బీటీ కళాశాలను యూనివర్సిటీగా మారుస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పిన మాటను అమలు చేయాలని అడిగిన ఏఐఎస్‌ఎఫ్‌ జిల్లా కార్యదర్శిని స్టేషన్‌లో విచక్షణారహితంగా కొట్టడం సిగ్గు చేటన్నారు. మంత్రుల పర్యటనల సమయంలో కమ్యూనిస్టులను గృహనిర్బంధాల పేరుతో అదుపులోకి తీసుకోవడం ఎంతవరకు సబబు అని పేర్కొన్నారు. కోడూరు ప్రాంతంలో బొప్పాయి పండించే రైతన్నకు మద్దతు ధర కల్పించాలని అడిగిన కమ్యునిస్టు నాయకులపైనా బైండోవర్‌ కేసులు పెట్టడం పోలీసుల చేతకానితనానికి నిదర్శనమన్నారు. రాజంపేట సబ్‌ కలెక్టర్‌ కార్యాలయంలో ఏర్పాటుచేసిన టోల్‌ ఫ్రీ నెంబరుకు ఎనిమిది ఫిర్యాదులందినా వారిపై ఎందుకు కేసులు పెట్టలేదని కలెక్టర్‌, ఎస్పీలను ఆయన ప్రశ్నించారు. జిల్లాలో భూ కబ్జాదారులు పెరిగిపోయి ప్రభుత్వ భూములను ఇష్టానుసారంగా దోచుకుంటున్న వారిపై కేసులు ఎందుకు పెట్టడం లేదన్నారు. ఎస్‌ఐలను పోలీసు స్టేషన్‌లో అధికార పార్టీ నాయకులు బెదిరిస్తున్నా కేసులు పెట్టని ఎస్పీ ప్రజలు, రైతుల సమస్యలపైన నిరసన తెలిపిన వారిపై నమోదు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. కలెక్టర్‌, ఎస్పీలపై దశలవారీగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాల శ్రీనివాసులు, మండెం సుధీర్‌, పి.కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

వివాహిత ఆత్మహత్యాయత్నం

మదనపల్లె రూరల్‌ : కుటుంబ సమస్యలతో ఓ వివాహిత ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన గురువారం బీకే.పల్లెలో జరిగింది. భర్త కరీముల్లా మందలించడంతో మనస్తాపం చెందిన బాజీదున్‌(25) చీమలమందు తాగి ఇంటి వద్దే ఆత్మహత్యాయత్నం చేసింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే బాధితురాలిని మదనపల్లె ఆస్పత్రికి తరలించారు.

WANTED
A LEADING FINANCIAL SERVICES MARKETING COMPANY REQUIRES
AREA MANAGER
FOR SELLING MOTOR INSURANCE
CTC Rs.3.5-4.5 LACS/ANNUM
PREFERABLY FROM GENERAL INSURANCE COMPANIES OR INSURANCE BROKING COMPANIES WITH 3 TO 4 YEARS OF EXPERIENCE.
LOCATION
CUDAPPA, RAJAMPET, PRODDUTUR
send your RESUME to
resume@skiretail.in
9840335849
Ski Retail Capital limited
No.1, Sambandam Street, T Nagar Chennai-600017.

15 ఎర్రచందనం దుంగలు స్వాధీనం



ఎర్రచందనం దుంగలు, స్మగ్లర్లతో పోలీసులు

వీరబల్లి (సుండుపల్లె): అటవీ ప్రాంతంలో ఎర్రచందనం దుంగలను తరలిస్తున్న స్మగ్లర్లను అరెస్టు చేసి వారి నుంచి 15 ఎర్రచందనం దుంగలను తిరుపతి టాస్క్‌ఫోర్స్‌ పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. వివరాలలోకి వెళ్లితే.. సానిపాయి అటవీ ప్రాంతంలో అప్పయ్యగారిపల్లి సమీపంలో తిరుపతి టాస్క్‌ఫోర్స్‌ పోలీసులు సుబ్బరాయుడు, ఆర్‌ఎస్‌ఐ లింగాధర్‌ టీం కూంబింగ్‌ చేపట్టింది. అక్కడ రెండు కార్లలో కొందరు ఎర్రచందనం దుంగలను లోడ్‌ చేస్తూ కనిపించారు. టాస్క్‌ఫోర్స్‌ పోలీసులు వారిని చుట్టుముట్టగా పారిపోవడానికి ప్రయత్నించారని పోలీసులు తెలిపారు. వారిని వెంబడించి 15 మంది నిందితులను పట్టుకుని తనిఖీ చేయగా 15 ఎర్రచందనం దుంగలు లభించాయని పేర్కొన్నారు. పట్టుబడిన వారు అన్నమయ్య, చిత్తూరు జిల్లాలకు చెందిన వారుగా గుర్తించామన్నారు. డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఏసీఎఫ్‌ శ్రీనివాసులు విచారించినట్లు తెలిపారు. అనంతరం సీఐ సురేష్‌కుమార్‌ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

మహిళపై దాడి.. బంగారం అపహరణ

పుల్లంపేట : పొలాల వద్ద కొండపైన మహిళపై దాడి చేసి రూ.5 లక్షల విలువైన బంగారం అపహరించుకుపోయిన సంఘటన బుధవారం పుల్లంపేట మండలంలో చోటుచేసుకుంది. బాధితురాలి వివరాల మేరకు.. పుల్లంపేట మండలం వత్తలూరు పంచాయతీ వి.వడ్డిపల్లి గ్రామంలో నివాసముంటున్న రమాదేవి రాజంపేటలో కుమార్తె వద్ద ఉంటున్నారు. పెనగలూరు మండలం ఇండ్లూరు గ్రామానికి చెందిన లక్ష్మి తనకు బకాయిపడిన డబ్బు తీసుకునేందుకు మంగళవారం రమాదేవి బయలుదేరింది. దారి మధ్యలో ఓ వ్యక్తి పరిచయమై బైక్‌లో ఎక్కించుకుని లక్ష్మి ఇంటికి తీసుకెళ్లాడు. అక్కడ ఆమె లేకపోవడంతో తిరిగి తన బైక్‌లో ఎక్కించుకుని రాజంపేటలో ఉన్న కుమార్తె వద్ద వదిలేసి వెళ్లాడు. వెళ్లాడు. బైక్‌పై వచ్చేటపుడు పొలం ఉంటే రూ.5 లక్షల లోన్‌ ఇప్పిస్తానని చెప్పాడు. లోన్‌ కోసం ఫోన్‌ చేసి పొలం చూపించాలని బుధవారం ఫోన్‌ చేశాడు. దీంతో మల్లెంవారిపల్లి జెడ్పీ పాఠశాల వెనక ఉన్న గుండాలతిప్ప వద్ద ఉన్న పొలం చూపేందుకు అతని బైక్‌పై రమాదేవి బయలుదేరారు. కొండపైకి ఎక్కిన తర్వాత అక్కడి నుండి తోసేశాడు. కిందపడి ఏడుస్తుంటే రాళ్లతో దాడి చేసి భయపెట్టాడు. అంతటితో ఊరుకోక మెడలోని మూడు తులాల మంగళసూత్రం, ఒకటిన్నర తులం కమ్మలు లాక్కొని పారిపోయాడు. వాటి విలువ రూ.5 లక్షలు. తీవ్ర గాయాలతో ఉన్న నేను బతుకుతానో లేదోనని జరిగిన విషయం నా కుమార్తెకు చెప్పాను అంటూ రమాదేవి తెలిపారు. అనంతరం పుల్లంపేట పోలీస్‌ స్టేషన్‌కు బుధవారం రాత్రి వచ్చి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

NEXA
WALK-IN INTERVIEW
MARUTI SUZUKI ARENA
MARUTI SUZUKI ARENA, NEXA, COMMERCIAL are looking for Committed & Dedicated Candidates for its Channel Partner at
TIRUPATI, CHITTOOR, MADANAPALLI & V.KOTA
Senior Relationship Manager (Team leader)
Location : Tirupati, Chittoor & Madanapalli
Degree with min 5 years exp. in Automobile Field
Relationship Manager (ARENA& NEXA)
Location : Tirupati, Chittoor & Madanapalli
Degree with min 2 years exp in Automobile Field / Freshers can also apply
Sales Manager Location : Chittoor,Madanapalli
Degree with minimum 5 years experience in the field of Automobile Industry.
Commercial Manager Location : Tirupathi
Degree with min 5 years exp in Commercial Vehicles
Sales Executives (Commercial) Location : Tirupati, Chittoor , Madanapalli & Srikalahasthi
Degree with 2 years experience in Commercial Vehicles
Manager (Maruti Driving School) Location : Tirupati
Degree with good communications skills
True Value Location: Tirupati,Chittoor & Madanapalli
MANAGER, EVALUATORS & EXECUTIVES
Degree with minimum 3 years experience in Buying and selling of used cars
Works Manager Location : Madanapalle
Diploma Mech/B.Tech Mech/Automobile engineering - having more than 5 years exp. in same field
Service Advisors Location : Tirupati, chittoor, Madanapalli & Srikalahasti
Diploma Mech/B.Tech Mech/Automobile engineering - having experience in automobiles
Technicians Location : Tirupati,Chitoor,Madanapalli&Srikalahasti
ITI Mech/Diploma Mech having experience more than 3years in same field
Telecallers (Female) Location :Tirupati
Degree with min 2 years exp in telecalling/freshers can also apply
Customer Care Executive (Female) Location :Tirupati
Degree with min 1 year exp in solving customer care issues
Drivers Location : Tirupati, Chittoor & Madanapalle
Minimum 3 yrs.of driving experience with valid LMV driving licence
Salary will be the best based on the experience & skills
Walk -in Interview On
12th / 13th / 15th September, 2025
between 10.30 am to 6.30 pm along with resume & originals
BHARGAVI AUTOMOBILES PVT. LTD.
Authorised Maruti Suzuki Dealer for Sales,Service& Spares.
D No. 2/B3,Thimminaidupalem, Beside Park Hotel, Renigunta Road, Near Auto Nagar,Tirupati-517501
Cell: 92487 21777, 84640 55558.
E.Mail: bhargavi.tpt.hr@gmail.com

విష జ్వరంతో చిన్నారి మృతి



అంకిపల్లి చందన (ఫైల్‌)

ఓబులవారిపల్లె : మండలంలోని వైకోట గ్రామానికి చెందిన అంకిపల్లి చందన (08) అనే చిన్నారి విష జ్వరంతో గురువారం సాయంత్రం మృతిచెందింది. బంధువుల కథనం మేరకు.. అంకిపల్లి విజయ్‌, రాజేశ్వరీ దంపతులకు ఒక్కగానొక్క కుమార్తె చందన. వివాహం జరిగిన 18 ఏళ్ల తరువాత చందన పుట్టడంతో గారాబంగా పెంచుకున్నారు. బ్రతుకుదెరువుకోసం చిన్నారి తల్లిదండ్రులు గల్ఫ్‌ దేశానికి వెళ్లగా పెద్దనాన్న సుబ్రహ్మణ్యం వద్ద చందన ఉంటూ స్థానిక ప్రైవేటు పాఠశాలలో మూడో తరగతి చదువుతోంది. గురువారం మధ్యాహ్నం పాఠశాలకు వెళ్లిన చందన రెండుసార్లు వాంతులు కావడంతో ఉపాధ్యాయులు ఇంటికి పంపారు. హుటాహుటిన రైల్వేకోడూరు ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ 105 డిగ్రీల జ్వరం చూపించింది. దీంతో పాపకు వాయువు వచ్చింది. మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చిన్నారి మృతిచెందింది. విషయం తెలుసుకున్న చిన్నారి తల్లిదండ్రులు గల్ఫ్‌ దేశం నుంచి స్వదేశానికి బయలుదేరారు. చందన మృతితో వైకోట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఇటీవల వర్షం కురవడంతో చెత్తాచెదారం కుళ్లి వారం రోజుల నుండి దోమలు అధికం కావడంతోవైకోట గ్రామంలోని ప్రజలు విషజ్వరాలతో బాధపడుతున్నారు.

చోరీ కేసులో ఏడాది జైలుశిక్ష



నిందితుడిని సబ్‌జైలుకు తరలిస్తున్న పోలీసులు

మదనపల్లె రూరల్‌ : చోరీ కేసుల్లో ముద్దాయికి మదనపల్లె రెండో అదనపు జ్యుడిషియల్‌ మొదటి తరగతి మేజిస్ట్రేట్‌ జే.కీర్తన, ఏడాది జైలు శిక్ష విధిస్తూ గురువారం తీర్పు ఇచ్చారు. మదనపల్లె పట్టణం చంద్రాకాలనీకి చెందిన కావడి సోమశేఖర్‌, 2021లో టూటౌన్‌ పోలీస్‌ స్టేషన్‌ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో చోరీకి పాల్పడ్డారు. అప్పటి పోలీస్‌ అధికారులు క్రైమ్‌ నెంబర్‌.64/2021, 969/2021 కేసులు నమోదుచేసి నిందితుడిని అరెస్ట్‌ చేశారు. విచారణ అనంతరం గురువారం నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి రెండు చోరీ కేసుల్లోనూ 248(2) సీఆర్‌.పీ.సీ. కింద దోషిగా నిర్ధారిస్తూ ఏడాది పాటు సాధారణ జైలుశిక్ష, రూ.1,000 నగదు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. టూటౌన్‌ పోలీసులు నిందితుడిని సబ్‌జైలుకు తరలించారు.

అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య



వెంకటేష్‌ (ఫైల్‌ఫొటో)

మదనపల్లె రూరల్‌ : అనారోగ్యంతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం మదనపల్లెలో జరిగింది. బి.కొత్తకోట మండలం కనికలతోపుకు చెందిన కృష్ణమూర్తి, సుజాతమ్మ దంపతుల కుమారుడు కె.వెంకటేష్‌(35) తన స్వగ్రామంలో రైస్‌మిల్‌, పౌల్ట్రీఫారం నిర్వహిస్తున్నారు. ఇతడు భార్య కీర్తి, కుమారుడు రేషంత్‌, కుమార్తె వెన్నెలతో కలిసి మదనపల్లెలోని నీరుగట్టువారిపల్లె చౌడేశ్వరీనగర్‌లో నివాసం ఉంటున్నారు. కొన్ని నెలల క్రితం మద్యం అలవాటు కారణంగా లివర్‌ దెబ్బతిని అనారోగ్యం పాలయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు ఆరు నెలలపాటు చిత్తూరులోని ప్రైవేట్‌ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. మూడునెలల క్రితం ఇంటికి వచ్చి వచ్చాడు. భార్య కీర్తి కోళ్లఫారం నిర్వహణకు వెళ్లగా.. మంగళవారం స్వగ్రామానికి వెళ్లిన వెంకటేష్‌ బుధవారం రాత్రి వెళ్లలేదు. గురువారం మధ్యాహ్నం పట్టణంలోని అయోధ్యనగర్‌ సమీపంలో ఓ చెట్టుకు ఉరివేసుకుని మృతి చెంది ఉండడాన్ని స్థానికులు గుర్తించి టూటౌన్‌ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు ఆరా తీసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ఆస్పత్రికి తరలించారు. వ్యాధి నయం కాదనే బెంగతో భర్త మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి భార్య కీర్తి ఫిర్యాదు చేసింది. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్‌ సీఐ రాజారెడ్డి తెలిపారు.

అటవీ అమరవీరుల త్యాగాలు మరువలేనివి



నివాళులర్పిస్తున్న జిల్లా అటవీశాఖాధికారి జగన్నాథసింగ్‌

రాజంపేట : అటవీ అమరవీరులు త్యాగాలు మరువలేనవని జిల్లా అటవీశాఖాధికారి జగన్నాథసింగ్‌ అన్నారు. జిల్లా అటవీశాఖ కార్యాలయం(రాజంపేట)లో అమరవీరుల సంస్మరణ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. డీఎఫ్‌ఓ క్యాంపస్‌లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా అటవీ ఉద్యోగులనుద్దేశించి డీఎఫ్‌ఓ మాట్లాడుతూ అటవీశాఖలో సేవలందిస్తూ ప్రాణాలు పోగొట్టుకున్నవారిని ఆ శాఖ ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటుందన్నారు. అటవీ ఉద్యోగులు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



కుంచపు నాగేంద్ర (ఫైల్‌)

రామాపురం (రాయచోటి జగదాంబసెంటర్‌): అప్పుల బాధ తాళలేక రామాపురం మండలం రాచపల్లె పంచాయతీ వడ్డెపల్లికు చెందిన కుంచపు నాగేంద్ర(35) ఆత్మహత్య చేసుకున్నట్లు రామాపురం పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు.. కుంచపు నాగేంద్ర ఎక్కువగా అప్పులు చేశారు. ఈ నేపథ్యంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం రాయచోటి ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు కలరు.

ఏసీఏ సౌత్‌జోన్‌ అండర్‌–23 మల్టీ డే మ్యాచ్‌లు



నయిముల్లా (107 పరుగులు)



రోషన్‌పవన్‌కుమార్‌ (226 పరుగులు)



సూతేజ్‌రెడ్డి (89 పరుగులు)

కడప వైఎస్‌ఆర్‌ సర్కిల్‌ : ఏసీఏ సౌత్‌జోన్‌ అండర్‌-23 మల్టీ డే మ్యాచ్‌లు గురువారం ప్రారంభం అయ్యాయి. స్థానిక కేఎస్‌ఆర్‌ఎం క్రికెట్‌ మైదానంలో కర్నూలు–అనంతపురం జట్లు తలపడ్డాయి. టాస్‌ గెలిచిన కర్నూలు జట్టు తొలుత బ్యాటింగ్‌ ఎంచుకుని 57 ఓవర్లకు మూడు వికెట్లు కోల్పోయి 222 పరుగులు చేసింది. ఆ జట్టులోని నయిముల్లా చక్కగా బ్యాటింగ్‌ చేసి 107 పరుగులు, సాయి గణేష్‌ 57 పరుగులు చేశారు. అనంతపురం జట్టులోని షేక్‌ కమిల్‌ రెండు వికెట్లు తీశాడు. అనంతరం వర్షం కారణంగా మ్యాచ్‌ నిలిపివేశారు.

వైఎస్సార్‌ క్రికెట్‌ స్టేడియంలో..

వైఎస్సార్‌ఆర్‌ క్రికెట్‌ స్టేడియంలో నెల్లూరు–చిత్తూరు జట్లు తలపడ్డాయి. ముందుగా టాస్‌ గెలిచిన నెల్లూరు జట్టు బ్యాటింగ్‌ ఎంచుకుని 75 ఓవర్లకు మూడు వికెట్లు కోల్పోయి 407 పరుగులు చేసింది. ఆ జట్టులోని రోషన్‌ పవన్‌ కుమార్‌ 213 బంతుల్లో 19 ఫోర్లు, 11 సిక్సర్లతో అద్భుతంగా బ్యాటింగ్‌ చేసి 226 పరుగులు చేశాడు. సోహార్‌ వర్మ 53 పరుగులు, సూతేజ్‌ రెడ్డి 89 పరుగులు చేశారు. దీంతో తొలి రోజు ఆట ముగిసింది.

బంగారం చోరీ

పెనగలూరు : మండలంలోని వడ్డి కాలనీ వద్ద జయమ్మ ఇంట్లో 13 తులాల బంగారం, పదివేల రూపాయలు నగదును దొంగలు అపహరించినట్లు ఎస్‌ఐ రవి ప్రకాష్‌ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. జయమ్మ కుటుంబ సభ్యులు ఆదివారం ఇంటికి తాళం వేసి కడపలోని తన బంధువుల ఇంటికి వెళ్లారు. తిరిగి బుధవారం రాత్రి వచ్చి చూడగా ఇంటి తలుపులు పగులకొట్టి ఉన్నాయి. బీరువా తాళాలు పగులకొట్టి బంగారు, నగదు అపహరించినట్లు గుర్తించి ఆమె పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రాయచోటి నుంచి క్లూస్‌ టీమ్‌ వచ్చి పరిశీలించింది. బంగారు చోరీ కేసు సీఐ బివి.రమణ విచారిస్తున్నట్లు తెలిపారు. షాపులలో సీసీ కెమెరాలు బిగించుకోవాలని ఎస్‌ఐ రవిప్రకాష్‌ రెడ్డి కోరారు.

వాహనం ఢీకొని రైతుకు తీవ్రగాయాలు

బి.కొత్తకోట : పనిమీద బి.కొత్తకోటకు వచ్చి బైక్‌ పై తిరిగి వెళుతున్న రైతును గురువారం రాత్రి స్థానిక రంగసముద్రం రోడ్డులో గుర్తుతెలియని వాహనం ఢీకొంది. వివరాలు..పీటీఎం మండలం రంగసముద్రంకు చెందిన రైతు సవరాల అన్నయ్య(60) సొంత పనిమీద బైక్‌ పై బి.కొత్తకోటకు వచ్చాడు. పని ముగించుకుని తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా రంగసముద్రం రోడ్డులోని పెట్రోలు బంకు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీనితో అపస్మారక స్థితికి చేరుకున్న బాధితున్ని మదనపల్లెకు తరలించగా మెరుగైన వైద్యం కోసం తిరుపతి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో...

గాలివీడు : మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయలయ్యాయి. నూలివీడు నుంచి గాలివీడు వైపు వస్తున్న టెంపో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం పరస్పరం ఢీ కొన్నాయి. ఇరువురికి గాయాలవడంతో క్షతగాత్రులను 108 వాహనంలో రాయచోటి ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పశువులు అడ్డొచ్చి..

మదనపల్లె: ఓ మహిళ బైక్‌ మీద పశువులు అడ్డొచ్చి ప్రమాదాన్ని గురైన ఘటన గురువారం రాత్రి జరిగింది. తంబళ్లపల్లె మండలం కుక్కరాజుపల్లికి చెందిన అనురాధ (33) కురబలకోట మండలం ముదివేడులో నర్సరీ నిర్వహిస్తోంది. పనులు ముగించుకొని రాత్రి ఇంటికి బైక్‌ మీద వెళుతుండగా ముదివేడు వద్ద పశువులు ఒక్కసారిగా అడ్డు రావడంతో అదుపుతప్పి ప్రమాదానికి గురి కావడంతో గాయపడింది. బాధితురాలిని ఆస్పత్రికి తరలించారు.

విద్యార్థినికి జాతీయ పురస్కారం

సుండుపల్లె : కేరళ రాష్ట్రం కొచ్చిన్‌లో ఆల్‌ఏజీ గ్రూప్‌ జిమ్నాస్టిక్స్‌ నేషనల్‌ చాంపియన్‌షిప్‌లో సుండుపల్లి వాసి కూరపాటి మౌక్తిక ప్రతిభ చూపారు. గ్రూపు, సింగిల్‌ విభాగాల్లో ద్వితీయ స్థానంలో నిలిచి జాతీయ పురస్కారం దక్కించుకున్నారు. సుండుపల్లె సాయన్నగారిపల్లెకు చెందిన రంగనాథ్‌బాబు కుమార్తె బెంగళూరు సంసిద్‌ ఇంటర్నేషనల్‌ స్కూల్‌లో ఆరో తరగతి చదువుతున్నారు. కేరళలో జరిగిన జిమ్నాస్టిక్‌ చాంపియన్స్‌ పోటీలలో ప్రతిభ కనపరిచి నేషనల్‌ అవార్డు అందుకున్నారు.

భార్య కోసం బైక్‌ పై వెళ్తూ దుర్మరణం



మృతి చెందిన నాగార్జున

మదనపల్లె : భార్యను ఇంటికి తీసుకొచ్చేందుకు బైక్‌ పై వెళ్తున్న భర్త దుర్మరణం పాలైన ఘటన గురువారం రాత్రి మదనపల్లె రూరల్‌ మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..మదనపల్లె ఎస్టేట్లో కాపురం ఉంటున్న వి.నాగార్జున (29) చేనేత కార్మికుడుగా పనిచేస్తూ జీవిస్తున్నాడు. వాల్మీకిపురం మండలం చింతపర్తిలో ఉన్న తన భార్య లావణ్యను ఇంటికి తీసుకొచ్చేందుకు బైక్‌ పై చింతపర్తికి బయలుదేరాడు. మార్గ మధ్యంలో కాశీరావుపేట వద్ద జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం నాగార్జున ను ఢీకొంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన నాగార్జున అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. మదనపల్లె రూరల్‌ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వాహనం ఢీకొని ఇద్దరికి గాయాలు

మదనపల్లె : గర్భిణీ అయిన భార్య ఆస్పత్రికి తరలించగా.. ఆమె కోసం బైక్‌ పై మదనపల్లి వస్తున్న భర్త, అతని మిత్రుడు ప్రమాదానికి గురైన ఘటన గురువారం రాత్రి కురబలకోట మండలం అంగళ్లు వద్ద జరిగింది. పోలీసుల కథనం మేరకు. బి.కొత్తకోటకు చెందిన శ్రీనాథ్‌ భార్య గర్భిణీ కావడంతో ఆమెను మదనపల్లె ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆమె వద్దకు వెళ్లేందుకు శ్రీనాథ్‌.. ములకల చెరువుకు చెందిన మిత్రుడు సురేష్‌ తో కలిసి బైక్‌ మీద బి.కొత్తకోట నుంచి మదనపల్లె కు బయలుదేరారు.

మార్గ మధ్యంలో కురబలకోట మండలం అంగళ్లు హైవే పై వెళ్తుండగా వెనుక వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం బైక్‌ ను ఢీకొంది. దీనితో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 సిబ్బంది మస్తాన్‌, మనోహర్‌ స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఒకరిని తిరుపతికి రెఫర్‌ చేశారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

FOR SALE

■ మైదుకూరులో నందు కాఫీ షేపుకు ఉపయోగపడే హెవీ గేజ్‌ కంటైనర్‌ 20x8 సైజ్‌ (ఏపాక్సి కోటింగ్‌ వేసినది) అమ్మబడును. సంప్ర: 6303025110

WANTED

■ మహాదేవ హైవే రెస్టారెంట్‌ నందు పనిచేయటకు 1-2 సం॥ అనుభవం గల హెల్పర్స్‌ కావలెను. అడ్రస్‌ సాక్షి సర్కిల్‌ పులివెందుల రోడ్‌, కడప సంప్ర: 70133 82066

■ మైదుకూరులో పనిచేయుటకు అనుభవం ఉన్న వెల్డర్లు వెంటనే కావలెను. జీతం: రోజుకు ₹ 800 - ₹1300 6303025110

FACULTY TEACHERS

■ Wanted Teachers Subject maths 3rd to 7th Classes TKR High School Jammalamadu Cont 9603737014

■ జిల్లాలో బ్యాంకుల్లో వర్క్‌ చేయుటకు అటెండర్స్‌, క్లర్క్స్‌, రికవరీ, క్యాష్‌ లోడింగ్‌, కం.ఆపరేటర్స్‌, క్యాషియర్స్‌, అసిస్టెంట్స్‌. జీ: 27000/-, Q: 10-డిగ్రీ. 8297349403

■ హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను పేషెంట్లను చంటిపిల్లలను చూసుటకు వర్కర్స్‌/నర్సులు కావలెను. ఫ్రీ వసతి ఫుడ్‌ జీ: 18K. Ph: 9640468899, 9640258899

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP&డాక్టర్స్‌ కావలెను. జీ:15 వేలు -40వేలు,ఫ్రీరూం+భోజనం.Hyd.8317512135

సాక్షి క్లాసిఫైడ్స్‌ కొరకు సంప్రదించండి
9705907418
9705944423
9010223797
9010072409

గమనిక

యాక్సిస్‌ బ్యాంక్‌ లిమిటెడ్‌
రిటైల్‌ లెండింగ్‌ అండ్‌ పేమెంట్‌ గ్రూప్‌ (సౌత్‌ జోనల్‌ ఆఫీస్‌/బ్రాంచ్‌): యాక్సిస్‌ బ్యాంక్‌ లిమిటెడ్‌, # 24-16, 17 & 18, గాంధీ రోడ్‌, ప్రొద్దుటూరు, కడప-516360.
యాక్సిస్‌ బ్యాంక్‌ లిమిటెడ్‌, 3వ అంతస్తు, గిగాప్లెక్స్‌, NPC-1, TTC ఇండస్ట్రియల్‌ ఏరియా, ముగల్సాన్‌ రోడ్‌, ఎయిరోలి, నవీ ముంబయి - 400708.
నమోదిత కార్యాలయం: "త్రిశూల్‌", 3వ అంతస్తు, సమర్థేశ్వర్‌ టెంపుల్‌ ఎదురుగా, లా గార్డెన్‌, ఎల్లిస్‌బ్రిడ్జ్‌, అహ్మదాబాద్‌ - 380006.
స్థిరాస్తి అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ (ఎన్‌ఫోర్స్‌మెంట్‌) రూల్స్‌, 2002లోని రూల్‌ 8(6) & 9 (1)కి నిబంధనతో చదువబడు సెక్యూరిటైజేషన్‌ అండ్‌ రీకన్‌స్ట్రక్షన్‌ ఆఫ్‌ ఫైనాన్షియల్‌ అసెట్స్‌ అండ్‌ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ ఆఫ్‌ సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ యాక్ట్‌ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.
లోన్‌రిఫ.నం.2431లో శ్రీ పోతినేని నారాయణ మరియు శ్రీమతి పోతినేని రుక్మిణమ్మ నుండి సెక్యూర్డ్‌ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయి 26-06-2024 నాటికి మొత్తం రూ. 30,58,859/- (ముప్పై లక్షల యాభై ఎనిమిది వేల ఎనిమిది వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) (ఈ మొత్తంలో 26-06-2024 వరకు లెక్కించిన వడ్డీ ఉన్నది)తో పాటు భవిష్యత్‌ వడ్డీ మరియు వ్యయాలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్‌ క్రెడిటార్‌ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకున్నటువంటి, సెక్యూర్డ్‌ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ చార్జ్‌ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన 26-09-2025న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్‌(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. అవసరమైన వివరాల కొరకు జతపరిచిన వేలం షెడ్యూలును చూడగలరు.

తెలిసిన తాకట్టు రుణభారాలు (ఏవేని)	లేవు
రిజర్వు ధర (రూ.లో)	రూ.38,66,500/- (ముప్పై ఎనిమిది లక్షల అరవై ఆరు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)
బయానా (రూ.లో)	రూ.3,86,650/- (మూడు లక్షల ఎనభై ఆరు వేల ఆరు వందల యాభై రూపాయలు మాత్రమే) కడప వద్ద చెల్లింపయ్యేలా 'యాక్సిస్‌ బ్యాంక్‌ లిమిటెడ్‌' పేరున DD/PO ద్వారా
బిడ్‌ పెంపుదల మొత్తం	రూ. 10,000/- (పది వేల రూపాయలు మాత్రమే)
బయానాతో పాటు బిడ్లు/ టెండరు దాఖలుకు చివరి తేది, సమయం మరియు ప్రదేశం	25-09-2025న సా.05:00 గం. వరకు. యాక్సిస్‌ బ్యాంక్‌ లిమిటెడ్‌, # 24-16, 17 & 18, గాంధీ రోడ్‌, ప్రొద్దుటూరు, కడప -516360 శ్రీ రాజేష్‌ కొప్పు గారికి అడ్రస్‌ చేయవలెను.
బహిరంగ ఇ-వేలం తేది, సమయం మరియు ప్రదేశం	26-09-2025న ఉ.11.00 గం. మరియు మ.12.00 గం. మధ్య, ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో వెబ్‌ పోర్టల్‌ https://www.bankeauctions.comలో, ఇ-వేలం బిడ్‌ ఫారం, డిక్లరేషన్‌ మొ॥వి కలిగిన ఇ-వేలం టెండరు డాక్యుమెంట్లు పైన తెలిపిన సర్వీస్‌ ప్రొవైడర్‌ వెబ్‌సైట్‌లో లభ్యమగును.

తనఖా పెట్టిన ఆస్తి వివరాలు
SRO, కడప వద్ద డాక్యుమెంట్‌ నం. 5016/1996, తేది : 16-12-1996 ప్రకారం శ్రీ పోతినేని నారాయణ పేరున ఉన్న సర్వే నం. 180/1 ద్వారా కవరు చేయబడిన, కడప జిల్లా, డోర్‌ నం. 36/198-11-1 గల ఆర్‌సిసి ఇంటి యొక్క విస్తీర్ణం ఎ. 0.02 సెంట్లు లేదా 98.74 చ.గల విస్తీర్ణంలో, కడప సబ్‌ జిల్లా, కడప మండలం, చిన్నచౌక్‌ గ్రామ పంచాయతీ, చిన్నచౌక్‌ గ్రామ పరిధిలో ఉన్న నివాసిత ఆస్తి యావత్తు మరియు కొలతలు: తూర్పు - పశ్చిమం : 85 లింకులు, ఉత్తరం - దక్షిణం : 24 లింకులు. సరిహద్దులు: తూర్పు : పబ్లిక్‌ రోడ్‌, దక్షిణం : సి. కామాక్షమ్మ మరియు చిన్న మున్నయ్య స్థలం, పశ్చిమం : ఇతరుల ఇల్లు, ఉత్తరం : డోర్‌ నం. 1/198-231 గల ఇల్లు.
పై సరిహద్దులలో 98.74 చ.గజాల విస్తీర్ణం, దానిలోని RCC నిర్మాణాలతో 1075.32 చ.అడుగుల మొత్తం బిల్టప్‌ ఏరియా, మొత్తం కార్పెట్‌ ఏరియా 914.02 చ.అ.లు మరియు మొత్తం విక్రయించదగిన ఏరియా 87.12 చ.గలు లేదా 1.80 సెంట్లు.
అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్‌ క్రెడిటార్‌ వెబ్‌సైట్‌ అనగా https://www.axisbank.com/auction-retailలో మరియు బ్యాంక్‌ ఆమోదిత సర్వీస్‌ ప్రొవైడర్‌ M/s C1 India Private Limited వారి వెబ్‌ పోర్టల్‌ https://www.bankeauctions.comలో ఏర్పాటుచేసిన లింక్‌ను చూడండి.
బ్యాంక్‌ ఆమోదిత సర్వీస్‌ ప్రొవైడర్‌ M/s C1 India Private Limited వారి వెబ్‌ పోర్టల్‌ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్‌లో వేలం నిర్వహించబడును.
ఏదేని ఇతర సహాయం కోసం కాబోయే బిడ్డర్లు శ్రీ రాజేష్‌ కొప్పు, నం.9014055599, బ్యాంక్‌ అధీకృత అధికారి వారిని కార్యాలయ వేళలలో ఉ.9:30 గం. నుండి సా.4:00 గం. మధ్య సంప్రదించగలరు.
సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ (ఎన్‌ఫోర్స్‌మెంట్‌) రూల్స్‌, 2002లోని రూల్‌ 8 (6) & 9 (1) క్రింద రుణగ్రహీతలకు ఈ నోటీసు 15 రోజుల నోటీసుగా పరిగణించబడును.
తేది: 08-09-2025
ప్రదేశం : కడప
సం/- అధీకృత అధికారి, యాక్సిస్‌ బ్యాంక్‌ లిమిటెడ్‌